అనుదినం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శుక్రవారం 17 మార్చి 2023

జూడో యాత్రకు బెల్లంపల్లి నాయకులు

తాండూర్ : సీఎల్పీ నేత బట్టి విక్రమార్క నిర్వహిస్తున్న హత్ సే హత్ జోడో పాదయాత్రకు గురువారం బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు. యువజన నాయకులు నతారి స్వామి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో నాయకులు జోడోయాత్రలో పాల్గొనేందుకు వెళ్లారు. అధికార పార్టీ చేస్తున్నా వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలతో మమేకం అయ్యే ఎందుకే జోడు యాత్రలో పాల్గొంటున్నట్లు చెప్పారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

చింతలమానేపల్లి :మండలంలోని కర్జెల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నాల్గో తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్థానిక ఎంపీటీసీ చౌదరి కల్పన రంగన్న గురువారం స్వంత ఖర్చులతో స్టడీ మెటీరియల్ అందజేశారు. విద్యార్థులు చక్కటి చదువులు చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రధానోపాధ్యాయుడు మోసిన్, ఉపాధ్యాయులు రఘుపతి పాల్గొన్నారు.

'ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత' అవార్డులకు దరఖాస్తులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మహిళా దినోత్సవం పురస్కరించుకొని పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ కనబర్చిన మహిళలను 'ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత-2023' అవార్డుల కోసం ఎంపిక చేసేందుకు అర్హులైన మహిళల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ అంజయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యక్తిగత, స్వయం సహాయక, చిన్న తరహా, సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంక్‌ల శుభ్రత, వ్యర్థాల శుద్ధీకరణ, చెత్త సేకరణ, చెత్తతో కళాకృతుల తయారీ, తడి చెత్త వినియోగం తదితర విభాగాల కోసం కృషి చేస్తున్న మహిళలు ఈ అవార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఆసక్తి కలిగిన మహిళలు ఈ నెల 22లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన వారికి జూన్ ఐదున జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలలో అవార్డులను అందించనున్నట్లు తెలిపారు.

అట్టహాసంగా ప్రారంభమైన భట్టి యాత్ర

- తొలి రోజు పిప్రి నుంచి ఇచ్చోడ వరకు పీపుల్స్ మార్చ్
- హాజరైన రాష్ట్ర ఇన్‌ఛార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, అగ్రనేతలు
- పాదయాత్రలో పాల్గొన్న వేలాది మంది కార్యకర్తలు
- కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఇచ్చోడ

కాంగ్రెస్ చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్రకు కొనసాగింపుగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ యాత్ర గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌ఛార్జి మాణిక్‌రావుఠాక్రే యాత్రను ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం పిప్రి నుంచి ప్రారంభించిన ఈ యాత్ర తొలిరోజున ఇచ్చోడ వరకు సాగింది. ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీకి చెందిన రాష్ట్ర స్థాయి అగ్రనేత చేపట్టిన తొలి యాత్ర కావడంతో ఉమ్మడి జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. హైదరాబాదులోని ఆయన నివాసం నుంచి బయలుదేరిన ఆయన నిర్మల్ మీదుగా నేరుగా పిప్రి గ్రామానికి చేరుకున్నారు. సాయంత్రం 5గంటలకు గ్రామానికి చేరుకున్న ఆయన తొలుత కుమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రను





ప్రారంభించారు. అనంతరం డా.బీ.ఆర్.అంబేడ్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఐసీసీ కార్యదర్శులు నదీమ్ జావిద్, రోహిత్‌చౌదరి, మంథని, భద్రాచలం ఎమ్మెల్యేలు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పోదెం వీరయ్య, పీసీసీ మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాయుద్ధనౌక గద్దర్ ఈ యాత్రకు హాజరై సంఘీభావం తెలిపారు.

అట్టహాసంగా ప్రారంభం..!

పాదయాత్ర చేపట్టేందుకు పిప్రికి వచ్చిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు బ్యాండ్ మేళాలు, డప్పు చప్పుళ్ల, గిరిజనుల గుస్సాడీ నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. పాదయాత్రలో భాగంగా గ్రామంలోని ఓ కిరాణం దుకాణం వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దారి పొడవునా వేలాది మంది కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 13 రోజుల పాటు చేపట్టే ఈ యాత్ర వివిధ ప్రాంతాల గుండా సాగనుంది. పిప్రి నుంచి పాదయాత్రగా ఇచ్చోడ మండల కేంద్రానికి చేరుకొని అక్కడ ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌లో నేతలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్, ఏఐసీసీ సభ్యురాలు గంద్రత్ సుజాత, మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, నాయకులు వన్నెల అశోక్, అడె గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి పథకం

- ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు

నవతెలంగాణ-దండేపల్లి



పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి పథకం వరం లాంటిదని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి లబ్దిదారులకు మంజూరైన 132 చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద ప్రజలకు, రైతులకు నిరంతరం శ్రమిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదే అని తాము చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వక కొందరు ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రతి గ్రామంలో తాగు నీటి వసతులు రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. అన్నీ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ద్యేయంగా పప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ పెట్టిన సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధిని చూసి టీఆర్ఎస్‌ను గెలిపించారని గుర్తు చేశారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్, గూడెం ఎత్తిపోతల పథకం తన కృషి ఫలితమేనని అన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ మోటపలుకుల గురువయ్యా, ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, ఏఎంసి వైస్ చైర్మన్ రెని శ్రీనివాస్, సహకార సంఘం చైర్మన్ లింగన్న, తహశీల్దార్ హనుమంతరావు, మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్ ఆర్ఐ రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

నేరస్తులకు శిక్ష పడేలా పోలీసు సిబ్బంది పని చేయాలి

- ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్ కుమార్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

దర్యాప్తులో ఉన్న కేసులలో సమగ్ర విచారణ చేపట్టి చట్టపరంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాల్లో కమ్యూనిటీ పోలీసింగ్ వ్యవస్థలో భాగంగా పోలీసులు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఇదే సందర్భంలో జిల్లా పోలీసులు కమ్యూనిటీ పోలీసు వ్యవస్థలో రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు ఆదర్శ ప్రాయులని రాష్ట్ర డీజీపీ అభినందించినట్లు తెలిపారు. జిల్లాలోని గుండాల రోడ్డు నిర్మాణం ఉచిత కంటి వైద్య శిబిరాలు, ఉచిత కృత్రిమ కాళ్ల మార్పిడి వంటి కార్యక్రమాలను డీజీపీ గుర్తు చేశారని, ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన అన్ని రకాల చర్యలను ఇతర శాఖల అధికారులతో సంప్రదించి పటిష్టంగా అమలు చేయాలని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించే విధంగా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ అచ్చేశ్వరరావు, జిల్లా అదనపు ఎస్పీ(ఏఆర్) భీమ్ రావు, డీఎస్పీలు శ్రీనివాస్, కరుణాకర్ పాల్గొన్నారు.

కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్‌లో గురువారం కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 16 నుండి 18 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మొదటి రోజైన గురువారం విగ్రహ మూర్తుల ఊరేగింపు, యజ్ఞ శాల ప్రవేశం, గణాధిపతి పూజ, పుణ్యహవచన, సంప్రోక్షణ, అఖండ స్థాపన, అంకురార్పణ కార్యక్రమాలు చేపట్టారు. మహిళల కోలాటాల మధ్య విగ్రహమూర్తుల శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయం నుండి విగ్రహమూర్తులను కట్ట మైసమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ కచ్చుకాయల అంజయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులు నవీన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి నగేష్, కోశాధికారి శంకర్‌లింగంతో పాటు భక్తులు పాల్గొన్నారు.

గ్రామంలో నీటి సరఫరా చేయాలి

నవతెలంగాణ-జైనూర్

మండలంలోని జామిని గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటికి నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. గురువారం గ్రామ పంచాయతీలో ఆమె జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావుతో కలిసి పలు వాడల్లో తిరుగుతూ నీటి సమస్యపై ప్రజలతో మాట్లాడారు. అనంతరం గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా కావడంలేదని జామిని గ్రామ పంచాయతీ సర్పంచ్ మెస్రం రాహుల్ చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి మిషన్ భగీరథ జిల్లా అధికారులకు ఫోన్ చేసి గ్రామంలో మిషన్ భగీరథ నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామంలో వాటర్‌ట్యాంకు వరకు నీరు అందిస్తున్న ఇంటింటికి వెళ్లే నల్లాలో లీకేజీ ఉండడంతోనే గ్రామంలో నీరు అందించడంలేదని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లీకేజీ ఉన్న ప్రాంతంలో మరమ్మత్తులు చేయించి నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. రెండు రోజుల్లో జామిని గ్రామ పంచాయతీలో వెంటనే నీరు అందించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్‌లాల, ఉప సర్పంచ్ సమాధన్, వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్ పాల్గొన్నారు.

గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జన్నారం

ఈ నెల 24 ,25 తేదీలలో హుస్నాబాద్‌లో నిర్వహించే గ్రామీణ పేదల సంఘం ఆరవ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతావత్ రాందాస్ నాయక్ అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో పేదల సంఘం మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సామ్య విధానం రద్దు, దున్నేవాడికే భూమి, సాధించే వ్యవసాయ విప్లవ లక్ష్యంతో గ్రామీణ పేదల సంఘం సుదీర్ఘ కాలంగా పనిచేస్తోందన్నారు. కుల మత వర్గ భేదాలు లేకుండా గ్రామీణ పేదలందరికీ ఏకం చేసి వారి సమస్యలపై ఈ సంఘం పోరాటం చేస్తుందన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో గ్రామీణ పేదలు సమస్యలు అలాగే ఉండిపోయాయన్నారు. ఆ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయని విమర్శించారు. గ్రామీణ పేదల సమస్యలను ప్రభుత్వాలు వెంట వెంటనే పరిష్కారం చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో మంచిర్యాల, జగిత్యాల జిల్లాల కార్యదర్శి దారంగుల ఎల్లయ్య జిల్లా అధ్యక్షులు వేముల నరసయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు దేవరకొండ సంధ్య, నాయకులు రాజమౌళి జైలు సింగ్, నితీష్ నాయక్ గొర్రె భూమయ్య పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్
- మూడు రోజుల టోకెన్ సమ్మె ప్రారంభం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సంఘం జిల్లా అధ్యక్షురాలు చందేకర్ జ్యోతి అధ్యక్షతన తలపెట్టిన మూడు రోజుల టోకెన్ సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐకేపీ వీఓఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనేక సందర్భాలలో సంబంధిత అధికారులకు, ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లిన సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమని అన్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న, కార్మికులుగా గుర్తించాలని, సెర్ప్ నుండి ఐడెంటి కార్డులు ఇవ్వాలని, భీమా సౌకర్యం రూ.10 లక్షలు వీఓఏలకు అందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న జీతాలను ఇవ్వాలని, నేరుగా సెర్ప్ నుంచి వేతనాలను నిర్ణయించి, బ్యాంక్ అకౌంట్లో ప్రతినెల మొదటివారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదనపు పనులు ఆపాలని, ఆన్లైన్ పనులను చేయించరాదని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలకు సంబంధింత అధికారులు, బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో సెల్వట్కార్ భుదు, మండల అధ్యక్షులు వేములవాడ రమేష్, మండల ఉపాధ్యక్షులు గందే సునీత, జిల్లా కోశాధికారి కీర్తి రమ, మండల కార్యదర్శి కట్కార్ కల్పన, మండల మాజీ అధ్యక్షురాలు ఫైమా, సుదర్శన్, శంకర్, సుధీర్, గణేష్, జైవాంత్, సంజీవ్, వినోద్, మహేష్, శారద, రమాదేవి, శ్రీలత, లక్ష్మి, అమృత,





జయ, పద్మ, సురేఖ, అర్చన జ్యోతి, కవిత, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్ : ఐకేపీలో పనిచేస్తున్న వీఓఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. మూడు రోజులపాటు నిర్వహించనున్న టోకెన్ సమ్మెను ఐకేపీ కార్యాలయం ఎదుట గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి సిరిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ వీఓఏల సమస్యల పరిష్కారం కోసం దశలవారిగా పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. వీఓఏల 3 రోజుల సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. 18న కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా వ్యాప్త ధర్నాలు, మహిళా సంఘాల సభ్యులతో కలుపుకొని వీఓఏలు ధర్నాను నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ముంజం ఆనంద్ మాట్లాడుతూ అనేక సందర్భాల్లో వీఓఏల సమస్యలు సంబంధిత అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమని అన్నారు. సెర్ప్ నుంచి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, బీమా సౌకర్యం రూ.10 లక్షలు వీఓఏలకు అందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ఉన్న జీతాలను ఇవ్వాలని, నేరుగా సెర్ప్ నుంచి వేతనాలను నిర్ణయించి విఓఏల బ్యాంక్ అకౌంట్లో ప్రతినెల మొదటివారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలకు సంబంధింత అధికారులు, బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. మొదటిరోజు దీక్షలో కాగజ్‌నగర్ మండల్ అధ్యక్ష కార్యదర్శులు జాడి ధనరాజ్, ముతినేని అంకయ్య ఐకేపీ వీఓఏల సంఘం జిల్లా కార్యదర్శి సిరిశెట్టి శ్రీనివాస్, పత్రయ్య పొన్నగీత, వనిత, సర్దార్ కళ్యాణి పాల్గొన్నారు.

ఆర్కే-5 గనిలో పిట్ సేఫ్టీ కమిటీ సమావేశం



నవతెలంగాణ-నస్పూర్

ఫిట్ సేఫ్టీ కమిటీ, సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాంట్ సమావేశం గురువారం ఆర్కే-5 గనిలో ఆర్కే-5,6 గ్రూప్ ఏజెంట్ ఏవి రెడ్డి, గని మేనేజర్ అబ్దుల్ ఖాదిర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గనిలో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనలో తీసుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో విశ్లేషించారు. ఎస్ఎంపీ(సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్)లో సూచించిన ప్రమాదాల నివారణ చర్యల పట్ల అవగహన కల్పించారు. పిట్ కమిటీ సభ్యులు, అధికారులు, మైనింగ్ స్టాఫ్, సూపర్‌వైజర్‌లు వివిధ విభాగాల ఉద్యోగులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రక్షణ పట్ల వివిధ కేటగిరీల ఉద్యోగులు ఎంత మేర అవగాహన కలిగింది వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాల నివారణ సూచనలు, పని ప్రదేశాల్లో కావాల్సిన ఏర్పాట్ల వివరాలు సేకరించారు. దీంతో పాటు బొగ్గు వెలికితీసే క్రమంలో ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అమలు చేయాల్సిన సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ ప్రాధాన్యతను ఏజెంట్ వివరించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనలో సింగరేణిలో ఇటీవల మంచి గుర్తింపు ఆర్కే-5 గని ఉద్యోగులు పొందారని అదే స్ఫూర్తి కొనసాగించాలని కోరారు. ప్రతి రోజు పని స్థలాల్లోకి వెళ్ళేముందు చేయబోయే పనికి సంబంధించి ఎస్ఓపీ, సీఓపీలు చదివి అందులో ఉన్న సూచనలకు లోబడి విధులు నిర్వహిస్తే ప్రమాదాల జరిగే అవకాశం ఉండదు అన్నారు. అందరూ విధిగా రక్షణ సూత్రాల పట్ల అవగాహన కలిగి ఉండటమే కాక వాటికి లోబడి పనిచేస్తేనే రక్షణతో కూడిన ఉత్పత్తి సాధ్యం అన్నారు. కార్యక్రమంలో రక్షణ అధికారి శివయ్య, సంక్షేమ అధికారి రణదీప్, అసిస్టెంట్ మేనేజర్‌లు రాందాస్, రాంచందర్, గ్రూప్ ఇంజనీర్ వీరన్న, అండర్ మేనేజర్ ఎల్లయ్య, ఇంజనీర్ సందీప్ ఫిట్ సెక్రెటరీలు మహేందర్ రెడ్డి, సత్యానారయణ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు న్యాయం చేయాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్
కలెక్టరేట్ ఎదుట ధర్నా.. ఆర్డీఓకు వినతి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

టీఎస్పీఎస్సీ బోర్డు కమిటీని రద్దుచేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి ఆర్డీఓ రాజేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులకు ప్రభుత్వము అనేక నోటిఫికేషన్లు ఇచ్చినప్పటికి పేపర్ లీకేజీతో నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లినట్లు అయిందని అన్నారు. యువతీ యువకులు కోచింగ్ సెంటర్లలో రూ.లక్షలు ధారపోసి కోచింగ్ తీసుకుని పరీక్షలు రాస్తే ఒకపక్క రాసినటువంటి పరీక్షలను టీఎస్పీఎస్సీ లీక్ చేయడం ఇది నిరుద్యోగులకు అన్యాయం చేసినట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు. పేద బడుగు బలహీన వర్గాల యువతీ యువకులు చదువుకొని ఉద్యోగాలు సాధించుకోవాలని లక్ష్యంతో ఉంటే ప్రభుత్వ విధానాలు పూర్తిగా నిరుద్యోగులకు అన్యాయం చేసే విధంగానే ఉంటున్నాయన్నారు.



టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ చేసిన బాధ్యులు, టీఎస్పీఎస్సీ బోర్డ్ చైర్మన్ పైన ప్రభుత్వము తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు దుర్గం రాజ్‌కుమార్, గెడం టీకానంద్, జిల్లా ఉపాధ్యక్షుడు చాపటి పురుషోత్తం, దుర్గం నిఖిల్, జిల్లా కమిటీ సభ్యులు జాడి తిరుపతి, తాల్లపెల్లి రాజేశ్వర్ పాల్గొనగా సిఐటియు జిల్లా అధ్యక్షులు అల్లూరి లోకేష్ మద్దతు తెలిపారు.

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

హాస్టల్లలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కోఆర్డినేటర్లు స్వర్ణ సత్తయ్య సూచించారు. జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయం, ఆదర్శ హాస్టల్‌లను సందర్శించి వసతుల వివరాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ రకాల రిజిస్టర్లు భోజనం తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించాలన్నారు. అప్పుడే వారు చదువుపై దృష్టి కేంద్రీకరించే అవకాశం ఉంటుందన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్న నేపథ్యంలో వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పదవ తరగతిలో హాజరుకాని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి నలంద, ఆదర్శ పాఠశాల వార్డెన్ శంకరమ్మ పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ సహదేవరావు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో వివిధ ప్రాంతాల్లో చేపడుతున్న సిసి రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కాడే హేమంత్ సహదేవరావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి అన్ని మండలాల ఎంపీడీఓలు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 30 కోట్లతో వివిధ ప్రాంతాల్లో చేపడుతున్న సిసి రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మార్చి చివరి నాటికల్లా పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు. మస్టర్ జనరేట్ చేసి ఎఫ్టీఓ జనరేట్ చేయాలన్నారు. మండలాల వారిగా ప్రారంభమైన పనుల వివరాలు తెలుసుకొని వాటికి సంబంధించిన ఎంబీ రికార్డు పనులు పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యం వహించకుండా నిర్దేశించిన గడువు లోపల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ సురేందర్, డీపీఓ రమేష్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని సైన్స్ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్‌ను గురువారం నిర్వహించారు. నెహ్రూ యువకేంద్రం అధికారి సుశీల్ బడ్, కళాశాల ప్రిన్సిపల్ జగ్‌రాం, పీడీ అనితతో కలిసి ఈ పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని ఈ పోటీలను ప్రారంభించారు. జిల్లాస్థాయిలో మూడు రోజుల పాటు కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, చెస్ విభాగాల్లో ఈ పోటీలు ఉత్సాహవంతమైన వాతావరణంలో జరగనున్నాయని తెలిపారు. చివరిరోజు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌వైకె మజీద్, కళాశాల సిబ్బంది ఉన్నారు.

మైనార్టీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక

నవతెలంగాణ-ముథోల్



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రోజు ఎంపీడీఓ సురేష్‌బాబు ఆధ్వర్యంలో మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణాల ఎంపికను డ్రా ద్వారా నిర్వహించారు. మండలానికి వివిధ కేటగిరీల కింద తొమ్మిది యూనిట్లు మంజూరయ్యాయని తెలిపారు. దీంతో 308మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో నాలుగు యూనిట్లకు గాను 252 మంది ధరఖాస్తు చేసుకున్నారు. దీంతో పోటీ తీవ్రంగా ఉండటంతో, ఎంపీడీఓ డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారు. మిగతా 5 గురు లబ్ధిదారులను బ్యాంకు లీకేంజీ ద్వారా త్వరలో ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్, ధరఖాస్తుదారులు పాల్గొన్నారు.

సీఐటీయూలో బీసీ హాస్టల్ డైలీ వేజెస్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ చేరిక



నవతెలంగాణ-నిర్మల్

బీసీ హాస్టల్ డైలీ వేజెస్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ 30 మందికిపైగా సీఐటీయూలో గురువారం చేరారు. వీరిని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ తమ కార్యాలయంలో కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీసీ హాస్టల్ డైలీ వేజెస్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ గత 7 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నారని అన్నారు. చాలిచాలని వేతనంతో పని చేస్తున్నారని అన్నారు. ఏ ఒక్కరికీ కూడా వేతనాలు సరిగా రావడం లేదని అన్నారు. ప్రస్తుతం 9 నెలల వేతనం పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. వెంటనే వేతనాలు విడుదల చేయాలని అన్నారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం జీఓ 60 ప్రకారం రూ. 15వేల 600 చెల్లించాలని అన్నారు. లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

నూతన కమిటీ ఎన్నిక...

బీసీ హాస్టల్ డైలీ వేజెస్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొమ్మెన సురేష్, ఉపాధ్యక్షులుగా గంగామణి, నర్సవ్వ, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ భీమ్ రావు, సహాయ కార్యదర్శులుగా దేవిబాయి, నాగభూషన్, కోశాధికారిగా రమేష్, కమిటీ సభ్యులుగా సుజాత, అనురాధ, పుష్ప, జయశ్రీ, సరస్వతి, విజయ, దేవిదాస్, పోసాని, పూర్ణచందర్, లక్ష్మిలు ఎంపికయ్యారు.

ముధోల్‌లో భారీ వర్షం

నవతెలంగాణ-భైంసా

ముధోల్ నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌తో పాటు ఆయా గ్రామాల్లో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపు లతో వర్షం కురియటంతో విద్యుత్‌ను కొంతసేపు సరాఫరాను నిలిపివేశారు. ముధోల్‌కు శనగ విక్రయించటానికి తీసుకు వచ్చిన రైతులు ఇబ్బందులు పడ్డారు.

పరీక్షకు ఆలస్యమై వెనుదిరిగిన విద్యార్థులు



నవతెలంగాణ-తాంసి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమై రెండు రోజులు గడుస్తున్నాయి. గురువారం ద్వితీయ సంవత్సరానికి సంబంధించిన పరీక్ష జరిగింది. ఉదయం 9.గంటలకు పరీక్ష ప్రారంభం కానుండగా 8.45 నిమిషాలకు పరీక్ష కేంద్రంలోనికి చేరుకోవాలి కానీ దూరప్రాంతం నుండి వచ్చి విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక మోటరు సైకిళ్లు ఆటోల్లో పరీక్షలకు హాజరవుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. భీంపూర్ మండలంలోని గుంజాల గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థులు అత్రం సునీల్, మాడవి అంబాదాస్, టేకం విద్యానంద్‌లు పరీక్ష రాయడానికి పది నిమిషాలు అలస్యం కావడంతో పరీక్ష రాయడానికి అనుపమతి ఇవ్వకపోవడంతో ఏమి చేయలేక విద్యార్థులు వెనుదిరిగి పోయారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-అదిలాబాద్ రూరల్

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తుందని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గంగుల కిరణ్ పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ప్రజల్లో ఆదరణ లభించకే ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ నెల 27న మావల మండల కేంద్రంలో పార్టీ ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే జోగు రామన్న, పార్టీ పరిశీలకులు గంగాధర్ గౌడ్ హాజరవుతున్నట్టు పేర్కొన్నారు. ఈ సమ్మేళన కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు నల్ల రాజేశ్వర్, ఏవన్, విలాస్‌రెడ్డి, గోవర్ధన్, అశోక్, నారాయణ, మహేందర్ యాదవ్, అజీమ్, నరేందర్ పాల్గొన్నారు.

కనీస సామర్థ్యాలను పెంచేందుకే పరీక్ష

నవతెలంగాణ-నార్నూర్

విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంచేందుకే న్యాష్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ ఆశన్న పేర్కొన్నారు. గురువారం ఉమ్మడి నార్నూర్, గాదిగూడ మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో మూడో తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. గుంజాల, చింతగూడ, గంగాపూర్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్ష తీరును పరిశీలించారు. తహసీల్దార్ ఆర్కా మోతిరాం, ఉపాధ్యాయులు రామారావు, సాంబన్న, దిలీప్, పాఠశాల సిబ్బంది సీఆర్పీ సుభాష్ ఉన్నారు.

బాసరలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ నుండి ప్రధాన వీధుల గుండా గురువారం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. ముందస్తుగా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు చేపట్టినట్లు ముథోల్ సీఐ వినోద్ రెడ్డి, బాసర ఎస్సై మహేష్ తెలిపారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర

- రాష్ట్ర వ్యాప్త బస్సు జాతాలు



నవతెలంగాణ-నిర్మల్

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించే జనచైతన్య యాత్రలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా బస్సు జాతాలు నిర్వహిస్తున్నట్టు నిర్మల్ నియోజకవర్గ కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. గురువారం సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బస్సు జాతను సీపీఐ(ఎం) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు సభ్యులు బివి రాఘవులు ప్రారంభించనున్నారని అన్నారు. ఈ జాతకు కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య నాయకత్వం వహించనున్నారని తెలిపారు. 23న అదిలాబాద్‌లో బస్సు జాత ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు నిర్మల్‌కు చేరుకుంటుందని అన్నారు. నిర్మల్‌లో బహిరంగ సభను నిర్వహించనున్నామని తెలిపారు. బైకులతో ర్యాలీ ఉంటుందని అన్నారు. 24న ఖానాపూర్ మీదుగా ఇంధనపల్లి చేరుకొని, ఉట్నూరు మీదుగా కాగజ్‌నగర్ వెళ్లనున్నదని తెలిపారు. అనంతరం నూతన నియోజకవర్గ పార్టీ కమిటీ సభ్యులుగా ఎస్.అరవింద్, డి.పోశెట్టి, హంస, స్రవంతి, రేఖ, అధిక్, దూపి పోశెట్టిని ఎన్నుకున్నారు.

మన ఊరు మన బడి లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-నిర్మల్

మన ఊరు మన బడి లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ వరుణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మన ఊరు మన బడి కార్యక్రమంపై కలెక్టర్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిర్దేశించిన లక్ష్యాలను అన్ని హంగులతో పూర్తి చేయాలని అన్నారు. 12 రకాల పనులలో ఏది పెండింగ్‌లో ఉండకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. టెండర్ పూర్తి అయిన వాటి పనులు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలలో ఎక్కడా కూడా రాజీ పడవద్దన్నారు. జిల్లాలో మన ఊరు మన బడిలో ఉపాధి హామీ చట్టం కింద 229 పాఠశాల లక్ష్యం కాగా, సుమారు రూ. 40 కోట్ల ఖర్చుతో వివిధ పనులు, ప్రహరీ గోడ, కిచెన్ షెడ్స్, మూత్రశాలల నిర్మాణం పనులు 56 పాఠశాలల్లో ముగింపు దశలో ఉన్నాయని అన్నారు. పనులు వేగవంతం చేయడానికి వేసవి కాలం మంచి సమయమని అన్నారు. జులై దాటితే వర్షాలు పడి పనులకు ఆటంకం కలుగుతుందని అన్నారు. పరిపాలనా ఆమోదం పొందిన రూ. 30 లక్షలలోపు పనులతో పాటు ఆ పై పనులను కూడా చేపట్టి పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు, మండల నోడల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు కాంట్రాక్టర్లను ప్రోత్సహించాలని అన్నారు. నిధులకు కొరత లేదని తెలిపారు. సమావేశంలో డీఈఓ రవీందర్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ శంకరయ్య, అర్ అండ్ బి ఈఈ అశోక్, డీఈ తుకారామ్, వివిధ ఏజెన్సీల డిప్యూటీ ఈఈలు ఏఈలు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రం తనిఖీ

నవతెలంగాణ-కుభీర్

ఇంటర్మీయట్ పరీక్షా కేంద్రాన్ని ఇంటర్మీడియట్ పరీక్షల పరిశీలన కమిటీ సభ్యులు గురువారం పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం విద్యార్థుల పరీక్ష కేంద్రాన్ని జిల్లా పరీక్షల పరిశీలన కమిటీ సభ్యులు జాదవ్ పరశురామ్, తుకారాం, రవికిరణ్‌లు పరీక్ష కేంద్రాన్ని తనఖీ చేశారు. వారి వెంట పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ సునీల్ కుమార్, డిపార్ట్‌మెంటల్ అధికారి వెంకటేశ్వర్లు ఉన్నారు. ద్వితీయ సంవత్సరం మొత్తం విద్యార్థులు 144 మందికి మొదటి రోజున 142 మంది హాజరయ్యారు. ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరీక్షల విభాగం కమిటీ అధికారులు మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని అన్నారు. అదే విధంగా విద్యార్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందే రావాలని లేనియెడల పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. అనంతరం



తహసీల్దార్ విశ్వంబర్ ఎస్సై షరీఫ్‌లు వేరు వేరుగా పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రజలతో మమేకమై ముందుకు సాగుతోందని, గత ప్రభుత్వాలతో ఆది సాధ్యం కాలేదని జైనథ్ ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ అన్నారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు లక్షరూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. అనారోగ్యానికి గురై అప్పులు చేసి ప్రయివేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న కుటుంబ సభ్యులకు సీఎంఆర్‌ఎఫ్ కొంత ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు లింగారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-నిర్మల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తోందని మున్సిపల్ చైర్మెన్ గంద్రత్ ఈశ్వర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వార్డు నెం 33 భాగ్యనగర్‌లోని పురాతన ప్రసిద్ధి గాంచిన రాధాకృష్ణ ఆలయా పునర్ నిర్మాణ పనులను సందర్శించారు. కాలనీ వాసులు, ఆలయ కమిటీ సభ్యులతో ఆలయ ప్రాంగణంలో ఆలయ పునర్ నిర్మాణం గూర్చి చర్చించారు. ఆలయ పరిసరాలను కాలనీ వాసులు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి రాధాకృష్ణ మందిరం పునర్ నిర్మాణం కొరకు రూ. 50 లక్షలు నిధులు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నిర్మల్ పట్టణంతో పాటు నియోజకవర్గంలో 600పైగా నూతన ఆలయాలు మంత్రి సహకారంతో బ్రహ్మాండంగా నిర్మాణం చేసుకున్నామని అన్నారు. ఆలయ పనులను త్వరలోనే మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ భాస్కర్ రావు, కౌన్సిలర్ సలిమ్, ఆలయ కమిటీ అధ్యక్షులు పి.శ్రీనివాస్, పి.నరహరి, పి.సత్యనారాయణ, నర్సిములు, దామోదర్ కె.శ్రీహరి, పి.తిరుపతి, టి.నారాయణ, కె.ఎం రాందేవ్, కె.వెంకటేశ్వర్లు, పి.రవి, కె.వెంకటేష్ బాబు, కాలనీవాసులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే జోగు రామన్న పర్యటన

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఎమ్మెల్యే జోగు రామన్న మావల గ్రామానికి రానున్నారని బీఆర్‌ఎస్ నాయకులు గంగుల కిరణ్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 9గంటలకు మావల గ్రామానికి చేరుకొని మజీద్ వద్ద ఎస్‌డీఎఫ్ నిధులతో రూ.20లక్షలతో నిర్మించనున్న దుకాణ సముదాయ నిర్మాణ పనులకు భూమిపూజ చేయనున్నారని తెలిపారు. అనంతరం రూ.10 లక్షలతో ముస్లీం మైనార్టీల కబ్రస్తాన్ స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణ పనులకు భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-సారంగాపూర్

మండల కేంద్రంలోని స్వర్ణ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి, ఎంపీడీఓ సరోజ స్థానిక సర్పంచ్ అయేషా సిద్ధిక్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. వేసవికాలం దృష్ట్యా గ్రామానికి వచ్చి పోయే ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం ఫిష్ ఫాండ్ ప్రదేశాన్ని పరిశీలించారు. అలాగే పల్లె ప్రకృతి వనంలోని నర్సరీని సందర్శించి మొక్కలు ఎండిపోకుండా నీటిని రెండు పూటల పోయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ బోజారెడ్డి, పంచాయతీ కార్యదర్శి పీరాజీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గురువారం మొదటిరోజు ప్రశాంతంగా జరిగాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలో 30 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా జనరల్‌లో 8,574 మంది విద్యార్థులకు గాను 478 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అలాగే ఒకేషనల్‌లో 974 మంది విద్యార్థులకు గాను 160 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 9,548 విద్యార్థులకు గాను 8,910 మంది విద్యార్థులు హాజరై 638 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈఓ రవీందర్ కుమార్ తెలిపారు. మాస్ కాపీయింగ్ కు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందుగానే చేరుకున్నారు. విద్యార్థుల హాల్ టికెట్ పరిశీలించి అనుమతించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

ఆయిల్ ఫామ్ పంటల సాగుపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-నిర్మల్

ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో అయిల్ ఫామ్ కంపెనీ మేనేజర్‌లతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మార్చి మాసంతరం వరకు నాలుగు వేల ఎకరాలలో లక్ష్యాన్ని చేరుకోవాలని, అలాగే జూన్, జులైకి సంబంధించి, ముందుగానే యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఆయిల్ ఫామ్ పంటల సాగు అధిక లాభాలను ఇస్తుందని అన్నారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. జిల్లాలో 8,420 ఎకరాల లక్ష్యం కాగా, ఇప్పటివరకు 3,530 ఎకరాలలో సాగు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంట సాగు చేయుటకు రైతులకు అనేక సౌకర్యాలు, సబ్సిడీలు కల్పిస్తూ ప్రోత్సహిస్తోందని అన్నారు. అడవి పందుల బెడద లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో హార్టికల్చర్ అధికారి శ్యామ్ నాయక్, డీసీఓలు, ఏరియా మేనేజర్‌లు, క్లస్టర్ అధికారులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-భైంసా

వాహనదారులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ముధోల్ ఎస్సై తిరుపతి అన్నారు. గురువారం ముధోల్ మండల కేంద్రమైన ముధోల్ నయబాది చౌరస్తాలో భైంసా-బాసర రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారుల పత్రాలను పరిశీలించి, సరైన పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని పేర్కొన్నారు. వాహనదారులు ప్రయాణ సమయంలో సరైన పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. పెండింగ్ చాలాన్లను చెల్లించాలని అన్నారు. వాహనాల తనిఖీల్లో ఏఎస్సై సుదర్శన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం తనిఖీ

నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలను గురువారం తహసీల్దార్ కరీం తనిఖీ చేశారు. కట్టుదిట్టమైన చర్యలతో, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరగాలని తహసీల్దార్ పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలకు 305 మంది విద్యార్థులు హాజరు కాగా, ఎనిమిది మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ కందూరి శంకర్ తెలిపారు.

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన



నవతెలంగాణ-ఇచ్చోడ

విద్యార్థులు సామర్థ్యాలను గురువారం కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష నిర్వహణలో భాగంగా కేంద్ర బృందం సభ్యులు సుభాష్ మండలంలోని ఇస్లాంనగర్, మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల పాఠశాల, ప్రయివేట్ పాఠశాలలైన ఎక్సలెంట్, ఎస్ఆర్ పాఠశాలలను సందర్శించి, మూడు, ఐదు తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల సామర్థ్యాలను పెంపొందించడంలో తల్లితండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని పేర్కొన్నారు. ఆయన వెంట జిల్లా సెక్టోరల్ అధికారి నారాయణ, ఎంఈఓ ఉదయ్ రావ్, పరీక్ష కేంద్రాల పరిశీలకులు మోహన్, ఎంపీడీఓ రాంప్రసాద్, ఏఓ కైలాస్, ఎంపీఓ రమేష్ ఉన్నారు.

రైతులకు తప్పని కష్టాలు

నవతెలంగాణ-భైంసా

ముధోల్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రానికి రైతులు తాము పండించిన శనగలు విక్రయించటానికి నానా అవస్థలు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణ శాఖ వర్షాలు కురుస్తున్నాయని హెచ్చరించడంతో గురువారం నుండి మూడు రోజులు కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు పీఏసీఎస్ ప్రకటించింది. దీంతో ట్రాక్టర్‌లో తెచ్చిన శనగ బస్తాలకు టార్పిలిన్ కవర్లు కప్పి, రైతులు అక్కడ కాపలకాస్తున్నట్టు తెలిపారు. మరో రెండు రోజులు పాటు తమకు ట్రాక్టర్ కిరాయితో పాటు ఇబ్బందులు తప్పవని రైతులు వాపోతున్నారు.

ఆలయ వార్షికోత్సవానికి విరాళం

నవతెలంగాణ-తాంసి

ఈ నెల 18, 19వ తేదీన మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ వార్షికోత్సవ నిర్వహణకు గురువారం బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రూ.25 వేలను ఆలయ కమిటీకి విరాళంగా అందజేశారు. ఆయనను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి, 19వ తేదీన వార్షికోత్సవానికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉమేష్ డోలే, అనిల్, భూమన్న, రమేష్, స్వామి. ఉన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శుక్రవారం 17 మార్చి 2023

వినియోగదారుల ఫోరాన్ని సంప్రదించాలి

నవతెలంగాణ-జన్నారం

న్యాయం కోసం వినియోగదారుల ఫోరాన్ని సంప్రదించాలని, ప్రతి ఒక్కరు డబ్బులు చెల్లించి పొందే సేవలన్ని వినియోగదారుల ఫోరం పరిధిలోకి వస్తుందని ప్రగతి వినియోగదారుల మండలి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల సురేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా వినియోగదారులు వారి సేవల్లో ఎటువంటి అన్యాయం జరిగినా ఫోరాన్ని సంప్ర దిస్తే కావాల్సిన న్యాయ సలహాలు, సూచనలు పొందేఆవకాశం ఉంటుందన్నరు. వినియోగదారుల ఫోరం ఎలాంటి సమస్యలనైనా పరిష్కరిస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో మండల కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి జిల్లా సభ్యులు వొల్లాల నర్సాగౌడ్, దాసరి శ్రీనివాస్, కూడల శ్రీధర్, గాజుల కోటమల్లయ్య పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని 11వ వార్డులో స్థానిక కౌన్సిలర్ గడ్డం సంపత్ ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరాన్ని పట్టణ ఇన్‌ఛార్జి గాండ్ల సమ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటిచూపు సమస్యలు ఉన్నవారు పరీక్షలు చేసుకోవాలని, ఈ శిబిరం మూడు రోజుల పాటు వార్డులో నిర్వహిస్తారని ప్రజలు ఈ అవశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ నాగరాజు, కౌన్సిలర్లు రెవెల్లి ఓదెలు, పొగుల మల్లయ్య జీలకర మహేష్ యువనాయకులు ఎరవెల్లి రాజేష్, చంద్ర కిరణ్, రాకేష్ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సూచించారు. జిల్లా కేంద్రంలోని బాలుర ఆశ్రమ పాఠశాలలో జిల్లాలోని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ రిసోర్స్‌ల సమావేశాన్ని జిల్లా గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు మణెమ్మతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అమలు చేస్తున్న ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను పగడ్బందీగా అమలు చేయాలని సూచించారు. గత విద్యా సంవత్సరం తక్కువ శాతం ఉత్తీర్ణత సాధించిన ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రస్తుత విద్యా సంవత్సరం తక్కువ ఉత్తీర్ణశాతం రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆశ్రమాలలో విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరం ఉండేలా, క్రమశిక్షణతో విద్యాభ్యాసం ఆశ్రమాలలో కొనసాగించేలా ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. డీటీడీఓ మణెమ్మ మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరం 37 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 1243 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రణాళిక బద్ధంగా విద్యార్థులను సంసిద్ధత చేశామన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. సమావేశంలో ఎసిఎంవో ఉద్ధవ్, ఎటీడీఓలు క్షేత్రయ్య, కమర్ హుస్సేన్, పురుషోత్తం, జీసీడీఓ శకుంతల, స్పోర్ట్స్ ఆఫీసర్ మధుసూదన్ పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు ముడు రోజుల సమ్మె



నవతెలంగాణ-చింతలమానేపల్లి

తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని మార్చి 16, 17, 18 మూడు రోజుల పాటు విఓఏలు విధులను బహిష్కరించి టోకెన్ సమ్మెను చేయనున్నారు. గురువారం సమ్మెకు సంబంధించిన నోటీసును మండలం నక్షత్ర మహిళ మండల సమాఖ్య ఏపీఎం రాజు యదవ్‌కు అందజేశారు. ఈ సమ్మెలో వీఓఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.20వేలు ఇవ్వాలని, రూ.10లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా కల్పించాలని, సెర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇవ్వాలని, గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతీనెలా వేతనాలను వీఓఎల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని, వీఓఏలపై మహిళా సంఘాలపై ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్ హెచ్‌జిలకు వీఎస్ఆర్, అభయహస్తం డబ్బులను చెల్లించాలని, ఎస్‌బీలైవ్ మీటింగ్‌ను రద్దు చేయాలని, అర్హులైన వీఓఏలకు సీసీలలుగా ప్రమోషన్లు కల్పించాలని పలు డిమాండ్లతో సమ్మెను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలంలోని వీవోఏలు పాల్గొన్నారు.

మానవ శరీరంలో కిడ్నీలు ముఖ్యమైనవి

నవతెలంగాణ-నస్పూర్

మానవ శరీరంలో కిడ్నీలు చాలా ముఖ్యమైనవి అని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ఆర్‌పీ-3,3ఎ గనిలో డివైజియం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కిడ్నీలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మానవులు తాగే నీరు, తీసుకునే ఆహారం నుంచి శుద్ధి చేసి, శరీరానికి పని చేయని వాటిని మలం లేదా మూత్రం ద్వారా బయటకు పంపేవి కిడ్నీలు మాత్రమేనని, రక్తం నుంచి వ్యర్థాలతో పాటు అదనపు ద్రవాలను ఫిల్టర్ చేయడంలో కిడ్నీలు కీలక పాత్ర పోషిస్తాయి అని పేర్కొన్నారు. అయితే ఓ వ్యక్తికి కిడ్నీ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణైతే వాటి ముఖ్య పనితీరును కోల్పోతాయని, దీంతో రోజువారీ కార్యకలాపాలు నిర్వహించడం కష్టమవుతుందని అన్నారు. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధి తారాస్థాయికి చేరితే వారికి డయాలసిస్ చేయాల్సి వస్తుందని, సమస్య మరీ తీవ్రమైతే కిడ్నీ మార్పిడి కూడా చేయాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో రక్షణాధికారి మహేందర్, ఫిట్ సెక్రటరీ రిక్కల గోపాల్, ఫిట్ ఇంజనీర్ ప్రేమ్ కుమార్, అండర్ మేనేజర్ కామేశ్వరరావు, ఇంజనీర్ సాయి శ్రావణ్, వెంటిలేషన్ ఆఫీసర్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

నేడు గ్రామసభలు

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని గోయగావ్, వాంకిడి గ్రామాల్లో శుక్రవారం మైనార్టీ రుణాల కోసం గ్రామసభలు నిర్వహింస్తున్నట్టు ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు వాంకిడి, మధ్యాహ్నం రెండు గంటలకు గోయగావ్‌లో ఈ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామసభలో ఎస్‌బీఐ మేనేజర్, టీజీబీ మేనేజర్ ఆధ్వర్యంలో గ్రామసభలో లబ్ధిదారులను ఎంపికచేయడంతో పాటు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న మైనార్టీలకు ఆయా గ్రామ పంచాయతీల్లో అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పూర్తి స్థాయి రక్షణ ఏర్పాట్ల మధ్య ఈవీఎం గోదాము

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలో ఏర్పాటు చేసిన ఈవీఎం గోదాముకు సంబంధిత శాఖల సమన్వయంతో పూర్తిస్థాయి రక్షణ ఏర్పాట్లు చేశామని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. గురువారం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బ్యాలటింగ్, కంట్రోలింగ్ యూనిట్లను జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పంజాబ్ రాష్ట్ర ఎన్నికల అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 277 బ్యాలెటింగ్ యూనిట్లు, 276 కంట్రోలింగ్ యూనిట్లను పంజాబ్ రాష్ట్ర ఎన్నికల అధికారులకు అప్పగించడం జరిగిందని, ఈవీఎం గోదాములోని బ్యాలటింగ్, కంట్రోలింగ్ యూనిట్లను స్కానింగ్ చేయడం జరిగిందని, ఆ దిశగా సంబంధిత అధికారులకు తగు జాగ్రత్తలు సూచించామని తెలిపారు. పంజాబ్ రాష్ట్ర ఎన్నికల అధికారులకు అప్పగించిన యూనిట్లను బందోబస్తు మధ్య తరలించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, తహసీల్దార్ రామ్మోహన్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

- 25న మంచిర్యాల జిల్లాకు సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర



నవతెలంగాణ-జన్నారం

ఆర్ఎస్ఎస్ విదానాలను అనుసరిస్తూ మోడీ ప్రభుత్వం తన మతోన్మాద చర్యలతో దేశ సంపదను లూటీ చేస్తూ కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందని సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలపైన రోజు రోజుకు ఆర్థిక భారం మోపుతోందని విమర్శించారు. మరోపక్క గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజలనడ్డి విరుస్తుందన్నరు. మహిళలకు రక్షణ లేకుండాపోయిందన్నరు. నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తానని చెప్పి ఎనిమిది సంవత్సరాల గడిచిన ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. సింగరేణి సంస్థకివ్వాల్సిన బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటు వారికి ఇచ్చి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ బీజేపీల కుట్రపూరిత విధానాలపై ప్రజలు తిరుగుబాటు చెయ్యాలని పిలుపునిస్తోందన్నారు. ఈనెల 25న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. యాత్రలో పార్టీ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అలాగే స్థానికంగా, మండలంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. వీటిని పరిష్కరించాల్సిన పాలకులు పట్టించుకోవడం లేదు రాబోయే కాలంలో ఈ అంశాల పైన పోరాటాలు చేయాలన్నరు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కనికరం అశోక్, అబ్దుల్ల, మగ్గిడి జయ, పోతు విజయ, శంకర్, ఓడిపెల్లి అంజన్న, రాజు, మౌనిక, విజయ, పోషవ్వ, మల్లేశ్వరి, సుశీల, వజీర భేగం, ముదశీర్ పాల్గొన్నారు.

ఒక్క ఓటుకు రెండు గుర్తింపులా

నవతెలంగాణ-నస్పూర్

ఒక్క ఓటు వేస్తే గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుగా గెలుస్తున్న తీరు ఎక్కడ లేని విధంగా సింగరేణిలోనే ఉందని అందుకే ప్రాతినిధ్య సంఘానికి ఒక ఓటు, సింగరేణి వ్యాప్తంగా గుర్తింపుకై ఒక ఓటు రెండు ఓట్ల పద్ధతిని ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి పేర్కొన్నారు. గురువారం శ్రీరాంపూర్ ఉపరితల గనిలో బ్రాంచ్ అధ్యక్షుడు మిడివెల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరై మాట్లాడారు. రెండు ఊర్లో పద్ధతిని ఏర్పాటు చేయడం వల్ల కార్మిక సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అందుకే రెండు ఓట్లను ప్రవేశపెట్టాలని సింగరేణిలో ఓట్లు మొదలైనప్పటినుండే సీఐటీయూ డిమాండ్ చేస్తుందని అన్నారు. అంతేకాకుండా ఈ విషయంపై గతంలో కోర్టుకు సైతం వెళ్ళామని, అయినా యాజమాన్యం కానీ ఇతర యూనియన్లు కానీ పట్టించుకోవడం లేదన్నారు. కోలిండియాలో అలవెన్స్‌లపై ఆదాయ పన్ను రద్దు చేయాలని ఒప్పందాన్ని, అన్ని యూనియన్లు కలిసి లేబర్ కమిషనర్ వద్ద ఒప్పందాలు చేస్తే వాటిపై సర్కులర్లు ఇప్పించకుండా గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఏ విధంగా కార్మికుల దగ్గరికి వెళ్లి ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. రాజకీయ జోక్యంతోనే కావాలనే యాజమాన్యం లేబర్ కమిషనర్ వద్ద చేసిన ఒప్పందాలపై సర్కులర్లు ఇవ్వక మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలనే రాష్ట్ర ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని విమర్శించారు. గెలిచిన సంఘాలు ప్రతిపక్ష యూనియన్‌లను మాట్లాడనీయకుండా చేసేందుకే యాజమాన్యంతో కలిసి కోడ్ ఆఫ్ డిసిప్లేన్‌ను మార్చడానికి ఒప్పుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి గోదారి భాగ్యరాజు, ఆర్గనైజర్ కస్తూరి చంద్రశేఖర్, నాయకులు శ్రీనివాస్, బానేష్, అజయ్, నరేష్, ఆర్జీ-1 బ్రాంచ్ కార్యదర్శి గౌస్ పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరు ఆదర్శంగా జీవించాలి

- జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి



నవతెలంగాణ-జైనూర్

నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఎవరికి ఇబ్బంది కలుగకుండా తమ జీవితాన్ని ఆదర్శంగా కొనసాగించాలని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని జామిని గ్రామంలో అఖండ హరినామ సప్తాహ కార్యక్రమానికి జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. నేటి యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండి గ్రామాభివృద్ధికి యువత తమ జీవితాన్ని ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడాలన్నారు. ఈతోబ ఆలయ అభివృద్ధికి తనవంతుగా ప్రహారిగోడ నిర్మాణానికి రూ.4 లక్షలు మంజూరుచేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సడక్‌గూడ నుంచి జామిని వరకు నూతన రోడ్డు మంజూరుకు ప్రత్యేక నిధులు కేటాయించి సీసీ రోడ్డు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో సమస్యల పరిష్కారనికి కృషి చేస్తానని బరోసా కల్పించారు. ఈ సప్తాహ కార్యక్రమం నిర్వహించడంతో నేటి యువతకు మహానుభావులు చేసిన త్యాగాల గురించి తెలియజేస్తూ వారి జీవితాలను యువత దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం ఎతగానో ధోహదపడుతుందని అన్నారు. గత 37 ఏండ్ల నుండి సప్తాహ కార్యక్రమాలు మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ఎంతో బ్రహ్మాండంగా జరుగుతాయని గుర్తు చేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో శుభపరినామమని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్‌లాల, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చిర్లె లక్ష్మణ్ యాదవ్, సర్పంచ్ మెస్రం రాహుల్, ఉప సర్పంచ్ సమాదన్, బీఆర్ఎస్ నాయకులు జాడి రవీందర్, గెడం లక్ష్మణ్, గ్రామస్తులు ముండె సతీష్, మహిళలు పాల్గొన్నారు.

జూన్‌లోపు భవన నిర్మాణం పూర్తి కావాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటులో భాగంగా నిర్మిస్తున్న కళాశాల భవనం జూన్ నెలాకరుకల్ల పూర్తి చేయాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం నుంచి బాబాపూర్ వెళ్లే రహదారి పక్కన నిర్మిస్తున్న వైద్య కళాశాల భవన పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రూ.32 కోట్లతో చేపట్టిన వైద్య కళాశాల భావన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ అనుమతి మేరకు ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రథమ సంవత్సరం తరగతులు ప్రారంభించే విధంగా ఇంజనీరింగ్ శాఖ అధికారులు 2 షిఫ్టుల ద్వారా పనులు వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తిచేయాలన్నారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆస్పత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు వారితో స్నేహభావంతో మెలగాలని వైద్యాధికారులకు సూచించారు. కార్యక్రమంలో వైద్య మౌలిక సదుపాయాల సంస్థ ఇంజనీరింగ్ అధికారులు ఆర్.నరసింహారావు, ఎన్.అంజయ్య, జిల్లా ఆస్పత్రి పర్యవేక్షకులు స్వామి పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించండి

- ఐకేపీ వీఓఏల సంఘం జిల్లా కార్యదర్శి ఆనంద్‌రావు
- ఏపీఎంకు సమ్మె నోటీసులు అందజేత



నవతెలంగాణ-కెరమెరి

వీఓఏల సమస్యలు పరిష్కరించాలని విఓఏల సంఘం జిల్లా కార్యదర్శి కూటికల ఆనంద్‌రావు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 16, 17, 18న జరిగే సమ్మెకు మద్దతుగా ఏపీఎం జగదీశ్వర్‌కు నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని పేర్కొన్నారు. ఉద్యోగుల భద్రత, కనీస వేతనం రూ.26,000, అర్హులైన వీఓఏలను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వీఓఏల వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలన్నారు. ఎస్‌హెచ్‌జి/విఓలైవ్ మీటింగ్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని తదితర సమస్యలు పరిష్కారం చేయాలని ఈనెల 18వ రోజున మండలంలో ఉన్న విఓఏలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విఓఏలు సుజాత, లక్ష్మి, ధర్మారావు, రఘునాథ్, దేవేందర్ పాల్గొన్నారు.

సింగరేణి వైద్యసేవలపై ఆరా



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిలోని డిస్పెన్సరీలో పీఎంఈ సెంటర్లను గురువారం డీఎంఎస్(మెడికల్) డాక్టర్ జార్జ్ జాన్ తనిఖీ చేశారు. ఉద్యోగులకు, కార్మికులకు, కార్మిక కుటుంబాలకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. పీఎంఈ, ఐఎంఈ చేస్తున్న పని తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో వైద్యసేవలు పొందుతున్న ఉద్యోగులు, రోగులతో ఆయన మాట్లాడారు. ఆస్పత్రిలోని ల్యాబ్, ఇతర వైద్య పరికరాలు, యంత్రాలను పరిశీలించారు. ఉద్యోగుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆస్పత్రులకు రెఫర్ చేయాలన్నారు. బెల్లంపల్లి జీఎం కార్యాలయంలో జీఎం జి.దేవేందర్ ఆయనను శాలువాలతో సన్మానించి మొక్కను బహూకరించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కెహెచ్ఎం గుప్తా, డీవైసీఎంఓ ఆర్ శౌరి, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్ బెహేర, పర్సనల్ మేనేజర్ ఐ.లక్ష్మణ్‌రావు, డీవైపీఎం రెడ్డిమల్ల తిరుపతి పాల్గొన్నారు.

రేపు మండలస్థాయి సమావేశానికి హాజరుకావాలి

నవతెలంగాణ-సిర్పూర్(టి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు, వాటి అమలు నివేదికలు అంశాలపై కలెక్టర్ బొర్కాడే హేమంత్ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులతో సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ రాజేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో పేరొన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో మండలస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉదయం 10 గంటలకు సమావేశానికి హాజరు కావాలని కోరారు. ప్రతి నెల మొదటి, మూడవ శనివారం మండలస్థాయి ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశంలో గ్రామస్థాయిలో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై సమీక్షించనున్నట్టు పేర్కొన్నారు.

సింగరేణి సంస్థలో ఉద్యోగం రావటం అదృష్టం



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయం ఆవరణలో గురువారం 11 మందికి కారుణ్య భూ నిర్వాసిత కుటుంబీకులకు ఉద్యోగ నియామక పత్రాలను ఏరియా జీఎం జి.దేవేందర్ డీఎంఎస్(మెడికల్) డాక్టర్ జార్జ్ జానితో కలిసి నియామక పత్రాలు అందజేశారు. అందులో 8 మంది పీడీఎఫ్(భూ నిర్వాసిత కుటుంబీకులు) ఉండగా ఏడుగురికి బెల్లంపల్లి ఏరియాలో, ఒకరికి ఆర్జీ(2) ఏరియాలో, ముగ్గురు కారుణ్య నియామక అభ్యర్థులకు ఆర్జీ(2) ఏరియాలో పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా జీఎం దేవేందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఓ అదృష్టంగా భావించాలన్నారు. క్రమశిక్షణతో పనిచేసి ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు మరెక్కడా ఉండవని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కెహెచ్ఎస్ గుప్తా, టీబీజీకేయస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజ్ శ్రీనివాస్‌రావు, ఎస్టేట్ అధికారిని నవనీత, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్ బెహేర, డీవైసీఎంఓ ఆర్ శౌరి, పర్సనల్ మేనేజర్ ఐ.లక్ష్మణ్‌రావు, డీవైపీఎం రెడ్డిమల్ల తిరుపతి పాల్గొన్నారు.

ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్ష మొదటి రోజు ఇద్దరు డిబార్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష మొదటి రోజు జిల్లాలో ఇద్దరు విద్యార్థులు డిబార్ అయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది మొదటి రోజు రెబ్బెన కళాశాలలో ఇద్దరు విద్యార్థులను డిబార్ చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం జిల్లా కేంద్రంలోని ఆదర్శ కళాశాలతో పాటు రెబ్బెన జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు మరో అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ చేశారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ సుమన్ వివరాలు వెల్లడిస్తూ జిల్లా వ్యాప్తంగా జనరల్ 4027, ఒకేషనల్ 700 మొత్తం 4727 మంది విద్యార్థులకు గాను జనరల్ 3910, ఒకేషనల్ 654 మంది హాజరయ్యారన్నారు. మొత్తం 163 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 20 కేంద్రాలలో ఇద్దరు విద్యార్థులు కాపీ కొడుతూ పట్టుబడినట్లు వారిని డిబార్ చేసినట్లు తెలిపారు.

అంధత్వ నివారణకు కంటి వెలుగు

నవతెలంగాణ-తాండూర్

అంధత్వంతో ఎవరు బాధపడకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పూసాల ప్రణయ్ కుమార్ తెలిపారు. గురువారం నీలాయిపల్లి గ్రామపంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కంటి పరీక్షలు నిర్వహించేందుకు రెండు వైద్య బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే కాసిపేట్ గోపాల్ నగర్, రేచీని, చౌటపల్లి, తాండూర్, మాదారం గ్రామపంచాయతీలలో కంటి వెలుగు కార్యక్రమం పూర్తి చేసినట్లు తెలిపారు. కలెక్షన్ కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి అద్దాలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రేపాక సునీత సర్పంచ్, జడ్పీటీసీ శాలిగామ బానయ్య, ఎంపీడీఓ వల్లంబట్ల ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి పాల్గొనినారు



అనుదినం జనస్వరం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
4
శుక్రవారం 17 మార్చి 2023

క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఈనెల 20న ఎంపిక పోటీలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

2023-24 విద్యా సంవత్సరానికి గాను ఆసిఫాబాద్ పట్టణంలో గల గిరిజన ఆదర్శ బాలికల క్రీడ పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాల కోసం చివరి దశ శారీరక సామర్థ్యా ప్రవేశ ఎంపిక పోటీలు 20వ తేదీన నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హేమంత్ బొర్కడే, డీటీడీఓ మణెమ్మలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంచి నైపుణ్యం గల క్రీడాకారిణిలు ప్రస్తుతం 4వ తరగతి చదువుతూ, 9 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజన విద్యార్థినీలు అర్హులని, గిరిజన ఆదర్శ బాలికల క్రీడ పాఠశాల క్రీడ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలని, ఇతర వివరములకు జిల్లా క్రీడల అధికారి మధుసూదన్‌ను 9573105057 సంప్రదించాలని పేర్కొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పత్తి దగ్ధం

నవతెలంగాణ-తాంసి

అరుగాలం కష్ట పడి పండించిన పత్తికి ధర లేక ధర పెరుగుతుందని ఆశతో అమ్ముకోలేక ఇంట్లో నిల్వ ఉంచుకున్న పత్తికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అగ్నిప్రమాదం జరిగి పత్తి దగ్గమైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం మండలంలోని పాలోడి గ్రామానికి చెందిన సర్పంచ్ శంకర్‌కు చెందిన వంద క్వింటాళ్ల పత్తి ఇంట్లో నిల్వ ఉంచాడు. సాయంత్రం ఈదురు గాలులు రావడంతో ప్రమాదవశాత్తూ పత్తి కుప్ప నుండి పొగలు రావడం గమనించిన అప్రమత్తమై నీళ్ల పోయడంతో పెను ప్రమాదం తప్పింది. అప్పటికే దాదాపు ఐదు క్వింటాళ్ల పత్తి దగ్గమైందని తెలిపారు.



మౌళిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, మౌళిక సదుపాయాలు, గిరిజన సంస్కృతిలపై ప్రత్యేక దృష్టిని కనబరుస్తూ జిల్లాలోని గిరిజన అభ్యుదయానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాయి సెంటర్ సభ్యులు, ఐటీడీఏ డైరెక్టర్లతో పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలని అన్నారు. గిరిజన మహిళలు రక్త హీనతతో బాధపడకుండా ఉండేందుకు పౌష్టికాహారం, చిరుధాన్యాలు తీసుకోవాలని అన్నారు. గిరిజన ప్రాంతాలలో విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, మౌళిక సదుపాయాలు, గిరిజన సంస్కృతిలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు, తన పరిధిలోని పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో ఉన్నటువంటి పనులకు ప్రతిపాదనలు పంపిస్తామని సూచనప్రాయంగా తెలిపారు. గిరిజన ప్రాంతాలలో మంజూరైన రోడ్ల పనులను త్వరలో పూర్తిచేయిస్తామని, వచ్చే వర్షాకాలంలో రవాణాకు అంతరాయం కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని అన్నారు. మారుమూల గ్రామాల్లోని గర్భవతులు ప్రసవ సమయానికి ముందే సమీప ప్రభుత్వ ఆస్పత్రులలోని బర్త్ వేటింగ్ రూమ్‌లో ఉంచి ప్రసవానంతరం వారి గ్రామాలకు పంపిస్తామని తెలిపారు. వచ్చే వేసవి కాలంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పోడు భూములు సాగు చేస్తున్న సుమారు 25 వేల మందికి అటవీ హక్కు పత్రాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు పంపిణీ చేయడానికి ఇప్పటికే పత్రాలు ప్రింటింగ్ చేయించామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో 8500 మంది గిరిజనులు సాగు చేస్తున్న అటవీ భూములను హక్కు పత్రాలను అందిస్తామని తెలిపారు. గిరిజన సంక్షేమానికి వందశాతం సహకారం అందిస్తామని అన్నారు. పీవీటీజీ గ్రామాలలో రోడ్డు సౌకర్యం కల్పిస్తామని, అర్హత గల వారందరికీ గృహాలు మంజూరు చేస్తామని తెలిపారు. ఎల్‌టీఆర్ కేసులు, ప్రాజెక్టు అధికారి కోర్టులో ఉన్న కేసులను పరిశీలించి, సానుకూలమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన గ్రామాలకు గిరివికాసం కార్యక్రమం కింద త్రి ఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. గిరిజనులు సాగు చేస్తున్న భూముల వరకు విద్యుత్ సౌకర్యం కల్పించడం ద్వారా బోరు బావులు, విద్యుత్ మోటార్లు మంజూరు చేసి సాగుకు యోగ్యాంగా సహకరిస్తామని తెలిపారు. ప్రతి నెల 4వ శనివారం రాయి సెంటర్ సమావేశాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఇండ్లు, భూములు, ఏ ఆధారం లేని గిరిజన నిరుపేదల జాబితాను సిద్ధం చేయాలనీ, అలాంటి వారికీ ప్రభుత్వ పరంగా సహకారం అందిస్తామని పేర్కొన్నారు. వివిధ గ్రామాలలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఇంట్లోని పిల్లలను పాఠశాలలకు తప్పని సరిగా పంపించాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నాణ్యమైన భోధన, ఉచిత వసతి సౌకర్యాలు అందిస్తున్నామని అన్నారు. ఉన్నత విద్యకు సహకారం అందించడంతో పాటు అవసరమైన శిక్షణ కార్యక్రమాలను అందిస్తున్నామని తెలిపారు. గ్రామాలలో ఏర్పాటు చేసిన పాఠశాలలు, వసతి గృహాలలో సార్‌మేడిలు తప్పని సరిగా పర్యవేక్షించాలని అన్నారు. ఉపాధ్యాయుడు సక్రమంగా బోధన చేస్తున్నారా, పాఠశాలకు హాజరు అవుతున్నారా అనే విషయాలను పరిశీలించాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి గిరిజన విద్యపై ప్రత్యేక ఫోకస్ కనబరిచి గిరిజన విద్యాభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉపాధి అవకాశాలతో భాగంగా మెరిట్ ఆధారంగా రిమ్స్‌లో నియామకాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో కల్తీ మద్యాన్ని అరికట్టేందుకు సహకరించాలని కోరారు. త్వరలో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై ఉట్నూర్‌లో సమావేశం ఏర్పాటు చేసి అన్ని అంశాలను సమీక్షిస్తామని తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుండి గిరిజన ప్రాంతాలలో పనిచేసే అదృష్టం కలిగిందని అన్నారు. గిరిజనులకు అవసరమైన కార్యక్రమాలను చేపట్టడానికి ప్రణాళికలతో ఉన్నానని కలెక్టర్ తెలిపారు. ట్రైనీ సహాయ కలెక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ గిరిజన మహిళలు తమ సమస్యలు తెలిపేందుకు బయటికి రావాలని, ప్రతి ఒక్కరూ చదువుకోవడం ద్వారా ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగ పరచుకోవచ్చన్నారు. గ్రామాలలో పిల్లలు పాఠశాలలకు వెళ్లే విధంగా రాయి సెంటర్‌లోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరి బాయి మాట్లాడుతూ గిరిజన మారుమూల గ్రామాలలోని మహిళల సమస్యలు పరిష్కరించాలని, వెనుకబాటు తనంలో గిరిజనులు ఉంటారని, ప్రసవ సమయంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించి, సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. సలహాదారు డా.తొడసం చందు మాట్లాడుతూ జిల్లాలో సామాజిక, ఆర్థిక, సాంస్కృతికంగా రాయి సెంటర్ల వ్యవస్థలు పని చేస్తున్నాయని అన్నారు. గిరిజనుల సంక్షేమానికి అప్పటి ప్రాజెక్టు అధికారులు చేపట్టిన పనులను ఆయన వివరించారు. జిల్లా మేడి దుర్గపటేల్ మాట్లాడుతూ ప్రతి గిరిజన గ్రామంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం, ప్రతి రాయి సెంటర్ పరిధిలో 20 నుండి 40 గ్రామాలు ఉంటాయని తెలిపారు. గిరిజన ఆచారాలు, కట్టుబాట్లతో రాయిసెంటర్‌లు నిర్వహిస్తారని అన్నారు. గిరిజన సంస్కృతికి, ఎలాంటి ప్రలోభాలకు లొంగని వారిని జిల్లా మేడిగా ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ రాయి సెంటర్లలో తగాదాలను పరిష్కరించడం, గ్రామాభ్యుదయానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. అంతకుముందు పలువురు సార్‌మేడీలు, ఆదిమ గిరిజనుల సలహా మండలి డైరెక్టర్ వారి సమస్యలను సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు దిలీప్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, సార్‌మేడిలు, డైరెక్టర్లు పాల్గొన్నారు.



కంటి వెలుగుతో కంటి సమస్యలు దూరం

- ఎంపీపీ మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-సారంగాపూర్

కంటి వెలుగుతో కంటి సమస్యలు దూరమవుతాయని ఎంపీపీ మహిపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని స్వర్ణ గ్రామంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, వైద్యులు వేదవ్యాస్, అలీ, హెల్త్ సూపర్‌వైజర్ కేఎం గౌడ్, గ్రామ సర్పంచ్ అయేషా సిద్దిక్, ఎంపీటీసీ భోజారెడ్డి, నాయకులు హది, మల్లేష్, పంచాయతీ కార్యదర్శి పిరాజీ పాల్గొన్నారు.

'పోటీ పరీక్షల్లో పారదర్శకత లేదు'

- ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

టీఎస్పీఎస్సీ లీకుల వ్యవహారంపై ఆందోళనలు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. ఇందులో భాగంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని గ్రంథాలయం వద్ద పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీఎస్పీఎస్సీ ద్వారా నిర్వహిస్తున్న పోటీ పరీక్షలలో పారదర్శకత లోపించిందని ఏబీవీపీ కన్వీనర్ కార్తీక్ ఆరోపించారు. టీఎస్పీఎస్సీ, ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నిఖిల్, అఖిలేష్, అరుణ్ ఉన్నారు.

ఆటో ఢీ ఒకరికి గాయాలు

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలం కర్జెల్లి గ్రామంలో గురువారం ఆటో ఢీ కొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతలమానేపల్లి మండల కేంద్రం నుండి గూడెం వైపుగా వెళ్తున్న ఆటో నడుచుకుంటూ వెళ్తున్న చౌదరి హన్మయ్యను బలంగా ఢీ కొట్టడంతో ముఖంతో పాటు తలకు గాయాలయ్యాయని తెలిపారు. క్షతగాత్రున్ని బంధువులు చికిత్స నిమిత్తం కాగజ్‌నగర్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం.

బాధితుడిని పరామర్శించిన జెడ్పీ చైర్‌పర్సన్



నవతెలంగాణ-జైనూర్

అనారోగ్యంతో బాధపడుతున్న జామిని ఎంపీటీసీ లటపటే మాధవ్ అనారోగ్యంతో పడుతున్న విషయాన్ని తెలుసుకున్న జెడ్పీచైర్‌పర్సన్ కోవ లక్ష్మీ గురువారం జామినికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. గ్రామంలో చేపట్టిన శ్మశాన వాటిక పనులు పరిశీలిస్తున్న సమయంలో ఈదురు గాలులు రావడంతో షెడ్డు ఆయనపై పడి కాళ్లకు గాయాలు కావడం జరిగిందని తెలిపారు. దీంతో కాళ్లు, చేతులు పనిచేయలేని పరిస్థితుల్లో ఉన్నందున ఆయనకు నడవడానికి యాంత్రాన్ని కొనుగోలు చేసేందుకు ఆర్థిక సాయాన్ని అందిస్తానని తెలిపారు. ఆమె వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కనక యాదవరావు, నేతకానీ రాష్ట్ర కన్వీనర్ జాడి రవీందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్‌లాల, వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, జామిని సర్పంచ్ మెస్రం రాహుల్, ఉప సర్పంచ్ సమాధన్, ఎంపీటీసీ ఆత్రం జుగాజీరావు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారులపై గుర్తించిన బ్లాక్ స్పాట్‌లలో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఇండికేషన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. వేగ నిరోధక స్ట్రిప్స్‌లను అమర్చాలని అన్నారు. గత సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు చర్చించిన మేరకు పనులు పూర్తిచేసి ప్రమాదాల నివారణకు సత్వర చర్యలు చేపట్టాలని అన్నారు. సమావేశంలో ప్రతిపాధించిన పనులను ఈ నెలాఖరులోగా పూర్తిచేసి నివేదికలు అందజేయాలని ఆర్ అండ్ బి ఈఈ ని ఆదేశించారు. అంతకుముందు నేరడిగొండ నుండి కుప్టి వరకు, టోల్ ప్లాజా నుండి నేరడిగొండ గ్రామం వరకు సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలనీ, గుడిహత్నూర్ నుండి సీతగొంది వరకు వెళ్లే దారిలో వేగ నిరోధకాలు, సూచికలు ఏర్పాటు చేయాలనీ ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. బోరజ్ చెక్ పోస్ట్ వద్ద సర్వీస్ రోడ్డు వైపు వెళ్లే వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. పులిమడుగు, ఇంద్రవెల్లి, శ్యామ్‌పూర్‌కు వెళ్లే రహదారిలో న్యారో బ్రిడ్జిల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. రాత్రి వేళల్లో వాహనదారులకు తెలిసే విధంగా రేడియం స్టిక్కర్‌లతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా పట్టణంలోని వివిధ కూడళ్లు, రిమ్స్ ముందు ప్రమాదాల నివారణకు వేగనిరోధకాలను అమర్చాలని అన్నారు. అన్ని శాఖల సహకారంతో ఆక్సిడెంట్ లను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్లు రిజ్వాన్ బాషా షేక్, ఎన్.నటరాజ్, ట్రైనీ సహాయ కలెక్టర్ పి.శ్రీజ, ఆర్డీఓ రమేష్ రాథోడ్, డీఎస్పీ ఉమేందర్, ఆర్ అండ్ బి ఈఈ నర్సయ్య, పంచాయతీ రాజ్ ఈఈ మహావీర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ డా.జైసింగ్ రాథోడ్, పోలీస్, రవాణా, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

గొర్లపల్లిలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం




నవతెలంగాణ-వేమనపల్లి

మండలంలోని గొర్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మోర్ల పద్మ ప్రారంభించారు. ఇందులో భాగంగా గ్రామస్తులకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సంధ్భంగా సర్పంచ్ పద్మ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు, కంటి సమస్యలతో బాధపడుతున్న వారు గ్రామపంచాయతీ కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటి సమస్యలు ఉన్నవారికి అద్దాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పున్నం, మెడికల్ ఆఫీసర్ డా.వారీస్ ఖాన్, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ ప్రవళిక, క్యాంపు కోఆర్డినేటర్ రాంశెట్టి బాపు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ చైతన్య ప్రసాద్, డాటా ఎంట్రీ ఆపరేటర్ జావీద్, హెల్త్ అసిస్టెంట్ లింగయ్య, పంచాయతి కార్యదర్శి సాయి, వార్డ్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఎఎన్ఎం కళావతి, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అడవులకు నిప్పంటిస్తే కఠిన చర్యలు తప్పవు

- ఫారెస్టు బీట్ అధికారి వెంకటేష్



నవతెలంగాణ-బెజ్జూర్

అడవులకు నిప్పు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని చిన్న సిద్దాపూర్ ఫారెస్టు బీట్ అధికారి వెంకటేష్ అన్నారు. గురువారం మండలంలోని చిన్న సిద్దాపూర్ గ్రామంలో అడవుల వల్ల కలిగే ప్రయోజనాలు, సంరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అడవుల్లో నిప్పు పడకుండా చూడాలని గ్రామస్తులను కోరారు. అడవుల రక్షణ, అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

18న నిర్వహించే లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి రవి పేర్కొన్నారు. గురువారం కోర్టు ఆవరణలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని చెల్లించని మొండి బకాయిల లబ్దిదారులకు ఈ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుండి సబ్సిడీ ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారులు, పంట రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రుణాలు చెల్లించకపోవడం వల్ల మొండి బకాయిలు ఉన్నాయని అన్నారు. వాటిని ఈ నెల 18వ తేదీన లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడుతాయని అన్నారు. లోక్ అదాలత్‌కు లబ్ది పొందిన అభ్యర్థులు హాజరుకావాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కాగజ్‌నగర్ యూనియన్ బ్యాంకు, కోసిని ఆంధ్రాబ్యాంకు, సిర్పూర్(టి) ఎస్‌బీఐ ఫీల్డ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా..!

నవతెలంగాణ-నస్పూర్

మంచిర్యాల నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయమని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంపూర్ కాలనీలో 23 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, ఇద్దరికీ షాదీముబారక్ చెక్కులను అందజేశారు. అలాగే సింగరేణి ఏరియాలో గత 30 సంవత్సరాలుగా ఉంటున్న 185 మందికి ఇండ్ల పట్టాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం ఆడబిడ్డల కోసం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి సంక్షేమ పథకాలతో అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఈసంపల్లి ప్రభాకర్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ ఘటనలపై ప్రభుత్వం బాధ్యత వహించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ నిర్వహించిన పరీక్షల ప్రశ్నాపత్రాల లీక్ ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ఇన్‌చార్జ్ మెస్రం భాస్కర్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ ద్వారా నిర్వహించిన పరీక్షల్లో పారదర్శకత లోపించిందని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే పరీక్ష ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది నిరుద్యోగులు ఎన్నో ఇబ్బందులు పడుతూ కష్టపడి పరీక్షలు రాస్తే చివరికి నిరుద్యోగులకు మిగిలింది కన్నీరు, నిరాశేనని ఆరోపించారు. టీఎస్పీఎస్సీ ఘటనలపై సిట్టింగ్ జడ్జితో పూర్తి విచారణ జరిపించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ నిందితుడు ప్రవీణ్‌ను సీబీఐతో విచారించాలని అప్పుడే వాస్తవాలు బహిర్గతమవుతాయని తెలిపారు. పేపర్ లీకేజీలో నిందితుడు ప్రవీణ్‌తో పాటు ఆ వ్యవహారానికి సంబంధం ఉన్న ఎంతటి అధికారులనైన కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల, నిరుద్యోగుల భవిష్యత్తుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అందుకే వారి జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు.

ప్రభుత్వం వేల ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కేవలం నోటిఫికేషన్‌లకే పరిమితమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే టీఎస్పీఎస్సీ చైర్మెన్ జనార్ధన్‌రెడ్డిని ఆ పదవిలోంచి తొలగించి నిర్వహించిన పరీక్షలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

సలుగుపెల్లిలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-బెజ్జూర్



మండలంలోని సలుగుపెల్లి గ్రామంలో ఆశ్రమ పాఠశాల ఆవరణలో కంటి వెలుగు శిబిరాన్ని గురువారం స్థానిక సర్పంచ్ కొడప విమల, పీఏసీఎస్ చైర్మన్ ఓం ప్రకాష్‌తో కలిసి ప్రారంభించారు. కంటి పరీక్షలతో పాటు కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ సాయికృష్ణ, మండల కోఆప్షన్ సభ్యుడు బషరత్‌ఖాన్, సర్పంచ్ హనుమంతు, ఎంపీటీసీ లక్ష్మీ, కార్యదర్శి ధర్మయ్య పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి ఇంటర్ పరీక్ష కేంద్రంలో 84 మంది విద్యార్థులు గైర్హాజరు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షల్లో గురువారం జరిగిన రెండో పరీక్షలో మొత్తం 84 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ రాథోడ్ శ్రావణ్ నాయక్ తెలిపారు.

నేడు రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలం పాట

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలం పాటను సజావుగా, నిబంధనల మేరకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజీవ్ స్వగృహ వేలం పాటల నిర్వహణ ఏర్పాట్లపై గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. వేలం పాటను ప్రశాంతంగా ఎలాంటి సమస్య తలెత్తకుండా నిర్వహించాలని, అవసరమైన ఏర్పాట్లు, సిబ్బందిని సమకూర్చుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ గతంలో ఎక్కువ ప్లాట్లు వేలం ఉన్నందున ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించామని తెలిపారు. నేడు నిర్వహించబోయే 58 ప్లాట్ల వేలం పాటకు ఇప్పటివరకు సుమారు 30 దరఖాస్తులు రావడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో చేపట్టిన వేలం పాటలకు సంబంధించిన అనుభవం గల సిబ్బందిని నియమించామని కలెక్టర్ కు వివరించారు. ఈ వేలం పాట నిర్వహించే జెడ్పీ సమావేశ మందిరం వద్ద డిడిలు తీసుకోవడానికి బ్యాంకర్లు కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారని, ఔత్సాహికులు సద్వినియోగం చేసుకొని సొంతింటి ప్లాటును సొంతం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ట్రైనీ సహాయ కలెక్టర్ పి.శ్రీజ, ఆర్డీఓ రమేష్ రాథోడ్, గృహ నిర్మాణ శాఖ నోడల్ అధికారి బసవేశ్వర్ రావు, బహిరంగ వేలం నిర్వాహక సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్ష

నవతెలంగాణ-నార్నూర్

ఇంటర్ ద్వితీయ సంవత్సరం మొదటి పరీక్ష గురువారం ప్రశాంతంగా కొనసాగింది. మొత్తం 275 మంది విద్యార్థులు పరీక్షలు రాయల్సి ఉండగా అందులో 9 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు కళాశాల ఇన్‌ఛార్జి బాలాజీ కాంబ్లె ఒక ప్రకటనలో తెలిపారు.

రామాలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్టాపన

నవతెలంగాణ-దిలావర్‌పూర్

నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని శ్రీ రామాలయంలో శని, ఆదివారాలలో పూజా కార్యక్రమాలు, ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలను పాల్దె నరహరి శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ అరుగుమీది రాంరెడ్డి ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం మహా అన్నదానం కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమానికి భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ సీతారాముల ఆశీర్వాలు పొందగలరని తెలిపారు.